<u>ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. తేదీ.31.07.2024.

<u>నగరంలోని కళాశాలలు మరియు స్కూల్స్ ల యాజమాన్యాలు మరియు బస్సు ఆపరేటర్ లతో సమావేశం నిర్వహించిన ట్రాఫిక్ డి.సి.పి. కె.చక్రవర్తి.</u>

నగరంలో ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి మనం తీసుకునే చిన్న చిన్న జగ్రతలతో ట్రాఫిక్ సమస్యను కొంతవరకు తగ్గించవచ్చు అన్న సదుద్దేశంతో సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, రోడ్డు ప్రమాదాల నివారణ అదే విధంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతపై ప్రజలకు, అవగాహన కల్పించాలి అని ఎస్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. కె. చక్రవర్తి గారి పర్యవేక్షణలో ది.31.07.2024వ తేదీన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయం నందు నగరంలోని కళాశాలలు, మరియు పాఠశాలల యాజమాన్యాలు మరియు ఆయా సంస్థల బస్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశంలో ట్రాఫిక్ డి.సి.పి. మాట్లాడుతూ...... నగరంలోని కళాశాలలు మరియు పాఠశాలల వద్ద ట్రాఫిక్ రద్దీ మరియు విద్యార్థుల భద్రత విషయంలో పలు సూచనలు అందించడం జరిగింది. సమర్ధవంతమైన డ్రైవర్ లను నియమించాలని, ఎప్పటి కప్పుడు వాహన ఫిట్నెస్ చూసుకోవాలని, బస్సు నడిపే సమయంలో డ్రైవర్ తో పాటు క్లీనర్ / కేర్ టేకర్ ఏర్పాటు చేయాలని, బస్సులు ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేయరాదని సూచనలు చేశారు మరియు ఎవరైనా ఫిట్నెస్ సరిగా లేకున్నా, డ్రైవర్ లు ఎక్కడ పడితే అక్కడ బస్సులు ఆపి ఇతర వాహనదారులకు, ప్రజలకు ఇబ్బంది కలిగించిన చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగు తుంది అని,యం.జి. రోడ్డులో ట్రాఫిక్ రద్దీ తగ్గించు నిమిత్తం పాఠశాల, కళాశాల బస్సులు బందరు రోడ్డులో కాకుండా ఇతర మార్గాల ద్వారా ప్రయాణించే విధంగా చూడాలని విధ్యార్థులను పాఠశాల/కళాశాల ప్రాంగణం లోనే బస్సు ఎక్కించడం మరియు దించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని, దీని వలన రోడ్డు పై రద్దీ తగ్గడంతోపాటు, విద్యార్థులకు మరింత భద్రత కల్పించిన వారు అవుతారు అని తెలియజేసారు. పాఠశాల/కళాశాల బస్సులను పబ్లిక్ రోడ్డు పై కాకుండా ఆయా ప్రాంగాణాలలోనే పార్కింగ్ చేసుకునే విధంగా ఏర్పాటు చేసుకోవాలని దీని వలన ఇతరులకు అసౌకర్యం కలుగకుండా ఉంటుందని తెలియజేసారు. పాఠశాల/కళాశాల పరిసర ప్రాంతాలలో తగిన సైన్ బోర్డు లను, స్పీడ్ బ్రేకర్ లను మరియు జీబ్రా క్రాసింగ్ లైన్ లను ఏర్పాటు చేయాలనీ తెలియజేసారు. ముఖ్యంగా పాఠశాల/కళాశాల బస్ డ్రైవర్లు మద్యం లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించకుండా ఉండేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు.

ఈ సమావేశం లో ట్రాఫిక్ డి.సి.పి. కె.చక్రవర్తి తోపాటు ట్రాఫిక్ ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐ.లు సిబ్బంది మరియు పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు మరియు ఆయా సంస్థల బస్ ఆపరేటర్లు సుమారు 100 మంది పాల్గొన్నారు.